www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| మంగళవారం | 18-02-2025 |

## నిజాలు నిర్భయంగా మీ వాస్తవంలో..!

అధికార కాంగ్రెస్ పార్టీ అయినా.. పదేండ్లు అరాచకాల, అవినీతి రాజ్యమేలిన బీఆరెస్ అయినా.. ఎవరైనా సరే, మాజీ ఎమ్మెల్యేలైనా, ప్రస్తుతం ఏలుతున్న పాలకులైనా సరే.. ఎవరి అవినీతి బాగోతమైన బయటపెట్టేందుకు వాస్తవం రెడీగా ఉంది. నిర్భయంగా, నిర్భీతిగా వాటిని ఆధారాలతో మాకు తెలపండి. మేము మా వెబ్‌సైట్‌తో పాటు, వాస్తవం టీవీ, వాస్తవం డిజిటల్ పేపర్‌లో వాటిని ప్రచురించి జనాలకు తెలియజేస్తాం. మేమిచ్చే ఈ వాట్సాప్ నెంబర్‌కు పూర్తి వివరాలు (ఆధారాలతో సహా) మాకు తెలపండి. మీ గురించి పూర్తి గోప్యత పాటిస్తాం. నిర్భయంగా వాస్తవంతో నేతల అవినీతి అరాచరాలకు, అధికారుల బాగోతాలు తెలియజేయవచ్చు. వీడియోలు ఉంటే కూడా పంపండి.




మీరు వివరాలు పంపాల్సిన మా వాట్సాప్ నెంబర్

**9398999156**





## ఫామ్‌హౌజ్ గేట్లు తెరుచుకున్నాయ్..!

# పోటెత్తిన అభిమానం..!!



**ఎన్నాళ్లకు ఎన్నేళ్లకు. అధికారంలో ఉన్నప్పుడైనా .. ఓడిపోయి ఏడాదైనా ఆ ఫామ్‌హౌజ్‌లోకి అడుగుపెట్టడం అందరికీ సాధ్యం కాదు. అపాయింట్‌మెంట్ దొరకాలే. అది అసాధ్యం. ఇప్పుడు చెప్పుకునే ముచ్చటేందంటే.. ఆ ఫామ్‌హౌజ్ గేట్లు తెరుచుకున్నాయి. అది కేసీఆర్ బర్త్ డే కాబట్టి. మరి ఇన్నాళ్లు కేసీఆర్ బర్త్‌డే చేసుకోలేదా అంటే ఫామ్‌హౌజ్‌లో చేసుకోలేదనే చెప్పాలి. ఓడినందుకు.. అక్కడే పరిమితమైనందుకు.. అక్కడే బర్త్‌డే జరుపుకున్నందుకు మొత్తానికి రావాలనుకున్నవారికి, కలవాలకున్నవారికి, కేసీఆర్‌కు విషెస్ చెప్పాలనుకునేవారికి గేట్లు తెరుచుకుని సాదరస్వాగతం పలికాయి. అభిమానం పోటెత్తింది. మూడు నాలుగ్గంటల పాటు అలా వస్తున్నారు. ఇలా కలుస్తున్నారు. సెల్ఫీలు, ఫోటోలు చకచకా దిగుతున్నారు. వీడియోలు గుంజుకున్నారు. ఒకరి తరువాత మరొకరు. మరొకరి తరువాత ఇంకొకరు. వరుసగట్టారు. తండోపతండలుగా కదిలారు. వచ్చేవాళ్లు వస్తున్నారు. పోయేవాళ్లు పోతున్నారు. అంతా జనసందోహం.**

**(దండుగుల శ్రీనివాస్)**

అభిమానసందడితో ఆ ఫామ్‌హౌజ్ పావనమైపోయింది. కేవలం కొంత మందికి మాత్రమే ఆ ఫామ్‌హౌజ్‌లోకి ప్రవేశం. ఇప్పుడిలా అందరికీ ఆ చాన్స్ లభించింది. మరక మంచిదే అన్న ట్టు.. ఓటమి అందరినీ కలిసేలా చేసింది. కేసీఆర్‌ను కిందికి దించింది. ఫామ్‌హౌజ్‌లోకి వెళ్లిన వారంతా అదో అద్భుతంగా తలిచారు. పనిలోపని కేసీఆర్ ఫామ్‌ను కూడా వీడియోలు తీసుకున్నారు.చూశారా మాసారు ఇక్కడ చేస్తుంది వ్యవసాయం. ఇగో ఇవే పొలాలు. ఇదే మా సారు ఫామ్‌హౌజు బిల్డింగు. అంటూ తెగ పోస్టింగులు చేసుకున్నారు సోషల్ మీడియాలో. వచ్చిన వారినంతా కలిసే ఓపిక లేక అలా పైన బిల్డింగు మీద నుంచి చేతలూపి అభివాదం చేసి లోపలి కి వెళ్లిపోయాడు కేసీఆర్. ఇ న్నేండ్లు చేసుకున్న బర్త్‌డేలన్నీ ఒకెత్త యితే ఈ ఫామ్‌హౌజ్ బర్త్‌డేనే కేసీ ఆర్‌కు ఎన్నటికీ గుర్తుంటది కావొచ్చు. ఎప్పటికీ మరిచిపోడు కావచ్చు.



## అక్రమార్కుల కళ్లల్లో ఇసుక..!



**అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం**

ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం రేవంత్ డ్డి ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని సూచించారు. అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. - వాస్తవం, హైదరాబాద్

# పాలమూరులో పథకాల పండుగ..!



- కోడ్ అమలులో లేని జిల్లాలకు బంపర్ ఆఫర్..!!
- కొత్త రేషన్ కార్డుల జారీకి సీఎం ఆదేశం
- అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్

**ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.**

**వాస్తవం, హైదరాబాద్:**

జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ ప్రక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సవిరీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఐఏఎస్‌లను అవమానించిన సీఎం!



- సీఎం తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితి..?: కేంద్ర మంత్రి బండి సంజయ్

**వాస్తవం, కరీంనగర్:**

ముఖ్యమంత్రిగా ఉంటూ ఐఏఎస్‌లను ఒక్క తప్పు చేయాలని అంటారా అవినీతి చేయొద్దు. తప్పులు చేయకుండా చూడాల్సిన ముఖ్యమంత్రే దిగజారి మాట్లాడతారా. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించ కుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్. నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల బాకీ, ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ, ప్రతి టీచర్లుసహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి 4 డీఏలు బాకీ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ, ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయంబర్స్ మెంట్ బాకీ, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ, మేధావులారా. బాకీల సర్కార్‌ను బండకేసి బాదండని అన్నారు.

# కుల గణన డైవర్ట్ కోసమే..

## రాహుల్ మతం పై చర్చ..! కులంపై కుళ్ళు రాజకీయం..!!

**బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క**



**వాస్తవం, హైదరాబాద్:**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం విరిడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.